File Copy
Dept of Information and Public Relations, Hyd. A.P.

VISALAANDHRA Phone 5301 | ఉదయం | Regd No. H203

విశాలాంధ్ర

700509

సంపుటి 18, సంచిక 37] విజయవాడ 6—5—1968 సోమవారం [6 పేజీలు 12పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు: ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా	బట్వాడా ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	రు. 12-75
నెలకు	రు. 3-75	రు. 4-25

కచ్ ప్రాంతంలో 400 మంది నిర్బంధం

కచ్ సత్యాగ్రహ సందర్భంగా

ఓఖా మే 5

కచ్ తీర్పుకు వ్యతిరేకంగా కచ్‌రాన్ ప్రాంతంలో నిషేధోత్తర్వులను ధిక్కరించి ప్రవేశించిన 400 మంది సత్యాగ్రహులను నేడు నిర్బంధించారు

గత ఏప్రిల్ 21 నుండి ఒకేరోజు ఇంత పెద్ద మొత్తం నిర్బంధాలు జరగటం ఇదే ప్రథమం

దక్షిణ వియత్నాం అంతటా తిరిగి వీత్కాంగ్ దళాల విజృంభణ

సైగాన్‌తోసహా 13 నగరాలు, పలు విమానస్థావరాలు, సైనికకేంద్రాలపై రాకెట్, ఫిరంగిదాడి

అమెరికన్, కీలుబొమ్మప్రభుత్వసైనికుల బెంబేలు

కీలుబొమ్మ సైన్యాధిపతికి తీవ్రగాయాలు

సైగాన్, మే 5

దక్షిణ వియత్నాం రాజధాని సైగాన్, మరో 12 నగరాలపైనా, పలు విమాన స్థావరాలు, సైనిక కేంద్రాలపైనా వియత్కాంగ్ దళాలు ఈ వుదయం రాకెట్లతోనూ ఫిరంగులతోనూ, దాడులు జరిపాయి సైగాన్‌లో, ఉభయపక్షాల సేనలకూ ప్రత్యక్షయుద్ధం జరుగుతున్నది.

సైగాన్‌లో అమెరికా రాయబారి బంకర్ నివాసగృహం పైనా, సైనిక రేడియో కేంద్రంపైనా, రేవుపైనా మొత్తం 116 ప్రాంతాలపై దాడిజరిగినట్లు అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

ఈ దాడులవల్ల రేవు వ్యాపారంగా 46 మంది అమెరికన్, కీలుబొమ్మ సైనికులు మరణించినట్లు 308 మంది గాయపడ్డట్లు అమెరికన్ సైనికాధికారులు అంటున్నారు.

సైగాన్‌లో ఇప్పటికీ (నేటి సాయం కాలం వరకు) జనగట్టు పోరాటంలో కీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాధిపతి బ్రిగేడియర్ జనరల్ గుయెన్‌గాన్ తీవ్రంగా గాయపడ్డాడు

సైగాన్ పదిమైళ్ల ఒక ప్రధాన రహదారి తంతెన మీదకూడా గెరిలాలు దాడిచేసి నష్టంకల్గించారని అమెరికా సైనిక ప్రతినిధి పత్రికల వారికి చెప్పారు.

ఈ సంతెనను ఉత్తరంగా అమెరికా పెట్రోల్ దళాలు, వియత్‌కాంగ్ యోధులను ఇంకా తీవ్రపోరాటం సాగుతున్నది.

సైగాన్‌లోని పెరిమాన్ నూనెమోటర్ల జాబుపోలీసుతో వియత్‌కాంగ్ కొట్లాడ ప్రారంభం అయినాయి అమెరికన్ రేడియో కేంద్రం భవనాలపై కూడా ఫిరంగికూటాలు పడ్డాయి.

ఈ దాడుల్లో ఒక నేవీ ఉద్యోగి మరణించారని, అమెరికా రాయబారి ఇందికి నష్టంఏమీ జరగలేదని అమెరికా ప్రతినిధి అన్నారు.

సైగాన్ ప్రభుత్వవర్గాల భీతి

కు కాట్టాలు జరగటంతో తిరిగి జనవరిలో మాదిరిగా దక్షిణవియత్నాం విముక్తి దళాలు సైగాన్ పైదిగుచునడుతున్నాయేమో నని సైగాన్ ప్రభుత్వ వర్గాలు భీతి చెందాయి.

సైగాన్ అమెరికా సైన్యాలను సర్వసన్నద్ధంగా వుంచమని హెచ్చరికలు జారీ అయినాయి

సైగాన్ రేవు ప్రాంతంమీదకూడా వీత్‌కాంగ్ దళాలు ఫిరంగి కాల్పులు జరిపాయి. రాత్రి 9 నుండి ఉదయం 6 గంటలవరకుతిరిగి సైగాన్‌లో కర్ఫ్యూ విధిస్తూ 'కి' ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

సైగాన్ నగరానికి, దక్షిణవియత్నాంలోని అమెరికా ప్రధాన విమాన స్థావరాన్ని కలిపే రోడ్డుపైగల ఒక పెద్ద వంతెనను పేల్చివేయటానికి వియత్‌కాంగ్ దళాలు యత్నించాయి.

అమెరికా రాయబార కార్యాలయానికి 4 వర్స్తాంగుల దూరంలో సైగాన్ వదిలి పెట్టిన ఇంకో వంతెనను కూల్చివేశారు.

సైగాన్‌లోకి వియత్‌కాంగ్ సైనికుల ప్రవేశంతరవాత అమెరికా ప్రతినిధి అన్నారు.

అయితే ఈదుపోరాటాలు జరవరిలో జరిపిన దాడి అంత తీవ్రంగాలేవని అన్నారు.

సైగాన్‌కు నీటి సరఫరా చేసే పంపుల మీద కూడా ఫిరంగి గుండ్ల వర్షం కురిసిందాడు.

నల్లరు ప్రాతికేయుల మృతి

సైగాన్ నగరంలోని హోలాన్ ప్రాంతంలో జరుగుతున్న నీటి పోరాటాల దూరదూరానికి వెళ్ళిన 6 గురు ఆస్ట్రేలియా ప్రతినిధుల పత్రికా విలేకరులు కాల్పులకు గురయి మరణించారు. మరో ఆస్ట్రేలియా పాత్రికేయుడు కొద్దిలో తప్పించుకున్నారు.

ఈ అయిదుగురు పాత్రికేయులూ ఒక జీపులో వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

సోవియట్—జపాన్ దేశాల మధ్య ఆర్థిక సహకార ఒప్పందం

టోక్యో, మే 5

జపాన్ - సోవియట్ యూనియన్‌ల మధ్య కూర్పు పై వీరియా లోని సహజ వనరుల అభివృద్ధికి వీలుగా విస్తృతమైన ఆర్థిక సహకార ఒప్పందం కుదిరింది.

తూర్పు సైబీరియా ప్రాంతం నూనె నుడిగుడుకు, బొగ్గు లోహాలు, కలప మొదలైన వనరులకు పెట్టింది పేరు. అయితే ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సోవియట్ కేంద్రాలకు దాదా దూరంగా వుండడంతో, వీటిని వినియోగంలోకి తీసుకురాలేక జపాన్ సముద్రపు మీదుగా సోవియట్ నౌకలు సైబీరియా తీరాన్ని తేలికగా చేరుకోవటం అందువల్ల ఇక్కడి సహజ వనరులను అభివృద్ధికి జపాన్ సహాయపడి, వనరుల అవసరమున్న సుదూరపు ప్రాంతాలకు కొనుక్కోవచ్చు

ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారం గురించి 1965 నవంబరులో మాస్కోలోవున్న జపాన్ ప్రతినిధి వరానికి సోవియట్ ప్రధాని కోసిగిన్ ఒక ప్రతిపాదన చేశారు.

అప్పటినుంచి ఇరుదేశాల మధ్య సంప్రదింపులు జరుగుతూనే వున్నాయి ప్రస్తుతానికి సైబీరియా లోని కలపను జపాన్‌కు పంపటానికి సోవియట్ సమ్మతించింది.

విజయవాడలో అగ్నిప్రమాదం

పూర్ణానందం పేటలో 72 ఇండ్లు దగ్ధం

విజయవాడ మే 5

విజయవాడలోని పూర్ణానందంపేట [బాస్టు పాలెంలో] నేడు సంభవించిన అగ్నిప్రమాదం మూలంగా 72 గృహాలు దగ్ధమైనాయి.

కొత్తపేట గొల్లపూడి గట్టున సంభవించిన ప్రమాదంలో మరో 5 ఇండ్లు జ్వాలలకు గురయ్యాయి.

నేటి మధ్యాహ్నం ఈ రెండు ప్రమాదాలు సంభవించాయి. తిన్న నేడు విజయవాడలో ఎండవేడిమి, గాడ్పులు విపరీతంగా వున్నాయి ఈ నేపథ్యంలో ఇంత హెచ్చు ఎండలు ప్రారంభించటం ఇదే మొదలు.

గొల్లపూడి గట్టున 5 గృహాలు దగ్ధమవటం మూలంగా 15 కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు.

బస్టుపాలెంలో జరిగిన ప్రమాదం మూలంగా ఎంతమంది నిర్వాసితులై నదీ విహారాలు అంతలేదు అయితే, అస్తినష్టం 5 వేల రూపాయలవరకు ఉండవచ్చునని అంతా.

పూర్ణానందం పేటలో అగ్ని ప్రమాదం సమయంలో ఒకవ్యక్తికి గాయాలు తగిలాయి అతన్ని అస్పత్రికి చేర్చటమైనది అయితే ఆతని పరిస్థితి ప్రమాదకరంగాలేదని మాత్రం తెలుస్తున్నది.

నేడు సంభవించిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైనవన్నీ దాదాపు పూరిండే

ప్రమాదానికి అందిన వెంటనే వాకూ హాజరై అగ్నిమాపక దళంవారు మంటలు ఆర్పటానికి తీసుకువెళ్ళిన నీళ్ళు సరిపోక పోవటం వల్ల ఇబ్బందులు ఎదురయినట్లు తెలుస్తున్నది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 5

విజయవాడలో నేటి మధ్యాహ్నం 3½ గంటలకు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 111 డిగ్రీలు.

గోపాలపట్నంలో మంటలకు బాలుని ఆహుతి

హైదరాబాదు మే 5

విశాఖ జిల్లా, గోపాలపట్నం గ్రామంలో నిన్న జరిగిన పెద్ద అగ్నిప్రమాదంలో 200 ఇళ్ళు ఇళ్ళు తగులబడిపోయాయి. 5 సంవత్సరాల బాలుడు మంటలకు ఆహుతి అయ్యాడు నష్టం దు 80 వేల వరకు వుండవచ్చునని అంతా చెప్పారు.

రాష్ట్ర ఎగుమతుల పెంపుకు ప్రత్యేక కార్పొరేషన్

ఎగుమతి పరిశోధక సంస్థ సిఫారసు

న్యూఢిల్లీ మే 5

ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎగుమతులను గణనీయంగా అభివృద్ధి చేయటం కోసం ఒక ప్రత్యేక రాష్ట్ర స్థాయి 'ఎగుమతి కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని భారత ఎగుమతి పరిశోధక సంస్థ సిఫారసు చేసింది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుండి 42 రకాల వరకుల ఎగుమతి అవుతున్నాయనీ, ప్రస్తుతం రు 11.2 కోట్ల విలువగల ఈ వస్తువుల ఎగుమతి అవుతున్నాయనీ ఈ సంస్థ తెలిపింది.

ఈ ప్రత్యేక ఎగుమతి కార్పొరేషన్ స్థాపింపబడినట్లయితే 1970-71 నాటికి రు. 28.8 కోట్ల మేరకు ఎగుమతులు పెరగగలవని ఈ సంస్థ తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వ అర్థర్థనపై ఈ సంస్థ ఈ పరిశోధన జరిపి 42 రకాల వరకులను గూర్చి పరిశీలనలు జరిపింది.

రాష్ట్రంనుండి మొత్తం ఏటా రు. 44.8 కోట్ల విలువగల వరకులు ఎగుమతి అవుతున్నాయనీ, పరిష్కరించిన ప్రయత్నాలు జరిపినట్లయితే ఈ ఎగుమతులు 1970-71 నాటికి రు 90.8 కోట్ల మేరకు పెరుగగలవనీ కూడా ఈ సంస్థ తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో చురుకైన వ్యాపార, వాణిజ్యవేత్తలు లేకపోవటం, ఎగుమతులకు సరియైన బాజావరణం లేకపోవటం ప్రధాన లోపాలని ఈ సంస్థ తెలిపింది.

ఈ సంస్థ పరిశీలన జరిపిన 42 రకాల వరకులలోనూ వ్యవసాయ ఉత్పత్తులైన మిర్చి, దనియాలు జీలకర్ర, చింతపండు, పొగాకు, ప్రాడ, మొదలైనవి కూడా వున్నాయి.

ఇటలీ - భారత్ వాణిజ్యాభివృద్ధికి భారత్ సూచనలు

న్యూఢిల్లీ, మే 5

ఇటలీ, భారత్ దేశాలమధ్య పరిరక్షణ వాణిజ్యాభివృద్ధికి ఉభయదేశాల మధ్య నిర్దిష్ట వస్తువులు ఎగుమతి దిగుమతి, ఒప్పందాలు జరగాలని భారత్ సూచించింది.

సాంప్రదాయేతర వస్తువులను ఇటలీ భారత్ నుండి దిగుమతి చేసుకోవాలనీ, భారత్‌కు అవసర వస్తువులను ఎగుమతి చేయాలనీ భారత్ సూచనలో వుంది.

ఉభయ దేశాలలోని ప్రయివేటు వ్యాపారస్తులమధ్యగానీ, లేక భారత్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్లు, ఇటలీలోని - ఇటువంటి సంస్థలమధ్య ఈ ఒప్పందాలు జరగాలని భారత్ సూచనలో వుంది

ఈ లోపూగా భారత వాణిజ్యమండలం ఒకటి ఇటలీలో ఎర్పడిన ఇటలీ మార్కెటింగ్ విషయాల పుస్తకరణ, పారేజింగ్ తదితర వ్యవహారాలను పరిశీలిస్తుంది

ఈ బృందంలో 10 మంది భారత వాణిజ్య నిపుణులు వుంటారు. ఈ బృందం ఇటలీ వాణిజ్య ప్రతినిధులతో కొన్ని ఒప్పందాలను కూడా చేసుకోవచ్చు.

ఇటలీకి మామిడిపండ్లు రసాలు, విల్వ చేయబడిన పండ్లు ఎగుమతి చేయటానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఆసక్తిగల సంస్థలు చేనేత వస్త్రాలు కార్ల విడిభాగాలను ఎగుమతి చేయటానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి

మే 13 న ఢిల్లీలో సంభాషణలు

ఫరక్కా బారేజి విషయమై

న్యూఢిల్లీ, మే 5

ఫరక్కా బారేజి విషయమై పాకిస్తాన్ భారత్ దేశాలమధ్య ఈనెల 13వ న్యూఢిల్లీలో సంభాషణలు ప్రారంభమౌతాయి.

పాకిస్తాన్ నూతన విదేశాంగ మంత్రిగా వియమించబడిన అర్జాద్‌హుస్సేన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది

ఈ సంభాషణలు సాంకేతిక విషయాలను సంబంధించినవిగా వుంటాయనీ, ఉభయ దేశాల నిపుణులు పాల్గొనగలరనీ ఈ ప్రకటనలో వుంది.

ఊటీ మే 5

కచ్ తీర్పు వ్యతిరేక సత్యాగ్రహ సందర్భంగా నేడు దయం నిషేధాజ్ఞలను ధిక్కరించి కచ్ ప్రాంతంలో 400 మంది కాలంటీర్లు ప్రవేశించారు.

ఏజెన్సీ ప్రాంతంలో దళారీపద్ధతి రద్దు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, మే 5

గిరిజనుల విశాల సత్నం. తూర్పు గోదావరి ఖమ్మం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలను బాగు చేయడానికి ఇటీవల జరిగిన కలెక్టర్ల మహాసభ చేసిన సిఫార్సులను రాష్ట్ర మంత్రివర్గం నిన్న ఆమోదించింది.

ముఠాదారీ, మాల్గుజారీ వడ్డీలను రద్దు చేయడానికి అడవుల యిన్యాలనీ గిరిజనుల స్వరాజ్యాన్ని పొడగించడానికి ఖమ్మం జిల్లాలోని ఆదివాసులను గిరిజనులను యిన్యాలనీ, కొరి గేవన్ పొడగ్యాలను అధికారుల ప్రామాణిక యిన్యాలనీ కాపీ, తేయాకు, మిరియాల అభివృద్ధికి వీలుగా వ్యాపారస్తులకు ప్రోత్సాహం యిన్యాలని గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఋణసౌకర్యాన్ని కలిగించాలని మహాసభ సిఫార్సు చేసింది.

ప్రణాళికాంగాలలో వందాయత్‌రాడ్ కాలను పరిపక్వం చేయడానికి ప్రత్యేకంగా కమిషనర్ నియమించి యేర్పాటు చేయడానికి అంగీకరించింది. ఈగాల అధికారిగా రెవిన్యూమన్యుడ్ నియమిస్తారు.

అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికల వారితో యీ విషయం చెప్పారు వందాయతీరాడ్ కాల కింద నని చేస్తున్న సిబ్బంది ప్రణాళికాంగ కమిషనర్ కార్యాలయానికి కేటాయిస్తారు.

అధ్యాపకులకు యు.జి.సి. గ్రాంట్లు

312 మందికి రు 2,10,450 కేటాయింపు

న్యూఢిల్లీ, మే 5

విశ్వవిద్యాలయాలలోనూ కళాశాలల్లోనూ పనిచేసే అధ్యాపకులకు పరిశోధనకాలాను కలిగించే నిమిత్తం 1968-69 విద్యా సంవత్సరానికి 312 మంది అధ్యాపకులను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఎన్నిక చేసింది

వీరికి రు 2 10 450లను అందజేసేందుకు అనుమతి యు జి సి. కర్ణమందించింది. ఈ మొత్తాన్ని కేటాయించటం నేడు జరిగింది.

సామాజిక అసమానతల నిర్మూలనే మార్క్సిజం లక్ష్యం

మార్క్స్ 150 వ జయంత్యుత్సవ సభలో శ్రీ గజేంద్ర గాడ్కర్ అభిభాషణ

న్యూఢిల్లీ మే 5

"మార్క్సిజం మూఢ విశ్వాసం కాదని, శాస్త్రీయ దృక్పథంపై ఆధారపడిన ఒకానొక ఆలోచన విధానం" అని మార్క్స్ 150 వ జయంతి ఉత్సవ సభలో ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గాడ్కర్ నేడిక్కడ స్పష్టం చేశారు.

"ఒకవైపు కుబేరులూ, మరోవైపు కడుదరిద్రులూ వున్న సమాజంలో ఆర్థిక అసమానతలను నిర్మూలించి, సమాజంలోవున్న ఒడుదుడుకులిల నివారణను లక్ష్యంగా పెట్టుకున్న" తత్వశాస్త్రమే మార్క్సిజమని స్పష్టం చేశారు.

నేషనల్ బుక్‌లట్ అధ్యక్షుడు ఏర్పాటుజేసిన కారల్ మార్క్స్ 150 వ జన్మదినోత్సవ సభలో శ్రీ గాడ్కర్ ప్రసంగిస్తూ ఆర్థిక సమానత్వ సాధనకు మార్క్స్ చూపిన బాట భారతదేశానికి కూడా దారిచూపగలదని అన్నారు.

మతాధిపతుల మతబోధన, వారిబోధనలను అనుసరించే అమాయక ప్రజా సామాన్యం గురించి, మార్క్స్ వెలిబుచ్చిన అభిప్రాయాలు అత్యధిక ప్రాధాన్యత వుందని, వర్తమాన పరిస్థితిలో, మార్క్స్ వెలిబుచ్చిన అభిప్రాయాలు దారిచూపగల భారతదేశానికి కూడా వర్తించుతాయని అన్నారు.

మొట్టమొదట, భారత ప్రజలు నేటికీ నవీన సాయుధులూనే వున్నారని ప్రజా సామాన్యంలో అమాయకత్వం ఇంకా గూడుకట్టుకొని వుందని తెల్పారు.

30 ఏండ్ల స్వాతంత్ర్యానంతరం కూడా భారతదేశంలో మత రహితరాజ్య ప్రజాస్వామ్య విధానం వెల్లువెత్తలేదని విచారం వ్యక్తం చేశారు పురాతన కాలం నుండి దోపిడింపబడుతున్న, అనగనింత అనుకున్న మతం, మతాధిపతులు ఇంకా అమలులోవున్నారు నలిగంగా దేశప్రజలు విధిత తెలియకుండా వున్నారు.

వియత్నాం శాంతి చర్చల తేదీ మారే సూచన

పారిస్ మే 5

అమెరికా ఉత్తర వియత్నాంలు పరస్పర ప్రాథమిక అంగీకారం సంభవించిన మే 10 వ తేదీనుండి గాక 12 వ తేదీనుండి ప్రారంభం కావచ్చునని నిన్న ఇక్కడ తెలిసింది.

చైనా వారిచే బంగాళాఖాతంలోకి రాకెట్ల ప్రయోగం?

న్యూఢిల్లీ మే 5

చైనావారు వింకియాంగ్ నుండి బంగాళాఖాతంలోకి మార్చి ఆరవవారంలో రాకెట్లను వేర్చినట్లు, కొన్ని లోహపుముక్కలు నేపాల్ భూభాగంలో పడినట్లు వచ్చిన వార్తలపట్ల లోక్‌సభ సభ్యుడు పడవుడు అంశాలను ప్రకటించాడు.

బహుశా ఈ విషయం రేపు లోక్‌సభలో ప్రస్తావించ బడవచ్చు.

మార్చిఆరవ వారంలో నేపాల్‌భూభాగంలో రాకెట్ ముందు భాగాన్ని పోలిన లోహపు ముక్కలు పడినట్లు ప్రయివేటు వర్గాలద్వారా తనకు తెలిసిందని లోక్‌సభలో ఎస్ ఎస్ ఏ అయినుడు శ్రీ సుబ్రమణ్యం నేడిక్కడ అన్నారు

కొన్ని నేపాలీ పత్రికలలో ఈ విషయమై వార్తలు వచ్చాయనీ కొంతమంది పాత్రికేయులు ఈ లోహపు ముక్కలను ప్రత్యక్షంగా చూచారని అనుచు వెలిబుచ్చారు.

అమెరికన్, కీలుబొమ్మప్రభుత్వసైనికుల బెంబేలు

కీలుబొమ్మ సైన్యాధిపతికి తీవ్రగాయాలు

సైగాన్, మే 5

దక్షిణ వియత్నాం రాజధాని సైగాన్, మరో 12 నగరాలపైనా, పలు విమాన స్థావరాలు, సైనిక కేంద్రాలపైనా వియత్కాంగ్ దళాలు ఈ వుదయం రాకెట్లతోనూ ఫిరంగులతోనూ, దాడులు జరిపాయి సైగాన్‌లో, ఉభయపక్షాల సేనలకూ ప్రత్యక్షయుద్ధం జరుగుతున్నది.

సైగాన్‌లో అమెరికా రాయబారి బంకర్ నివాసగృహం పైనా, సైనిక రేడియో కేంద్రంపైనా, రేవుపైనా మొత్తం 116 ప్రాంతాలపై దాడిజరిగినట్లు అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

ఈ దాడులవల్ల రేవు వ్యాపారంగా 46 మంది అమెరికన్, కీలుబొమ్మ సైనికులు మరణించినట్లు 308 మంది గాయపడ్డట్లు అమెరికన్ సైనికాధికారులు అంటున్నారు.

సైగాన్‌లో ఇప్పటికీ (నేటి సాయం కాలం వరకు) జనగట్టు పోరాటంలో కీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాధిపతి బ్రిగేడియర్ జనరల్ గుయెన్‌గాన్ తీవ్రంగా గాయపడ్డాడు

సైగాన్ పదిమైళ్ల ఒక ప్రధాన రహదారి తంతెన మీదకూడా గెరిలాలు దాడిచేసి నష్టంకల్గించారని అమెరికా సైనిక ప్రతినిధి పత్రికల వారికి చెప్పారు.

ఈ సంతెనను ఉత్తరంగా అమెరికా పెట్రోల్ దళాలు, వియత్‌కాంగ్ యోధులను ఇంకా తీవ్రపోరాటం సాగుతున్నది.

సైగాన్‌లోని పెరిమాన్ నూనెమోటర్ల జాబుపోలీసుతో వియత్‌కాంగ్ కొట్లాడ ప్రారంభం అయినాయి అమెరికన్ రేడియో కేంద్రం భవనాలపై కూడా ఫిరంగికూటాలు పడ్డాయి.

ఈ దాడుల్లో ఒక నేవీ ఉద్యోగి మరణించారని, అమెరికా రాయబారి ఇందికి నష్టంఏమీ జరగలేదని అమెరికా ప్రతినిధి అన్నారు.

సైగాన్ ప్రభుత్వవర్గాల భీతి

కు కాట్టాలు జరగటంతో తిరిగి జనవరిలో మాదిరిగా దక్షిణవియత్నాం విముక్తి దళాలు సైగాన్ పైదిగుచునడుతున్నాయేమో నని సైగాన్ ప్రభుత్వ వర్గాలు భీతి చెందాయి.

సైగాన్ అమెరికా సైన్యాలను సర్వ

4 అమెరికన్ విమానాలకూల్చివేత

హాంకాంగ్ మే 4

తమ భూభాగంపైకి వచ్చిన ఒక గూఢచారి విమానాన్ని కి అమెరికన్ యుద్ధవిమానాలను తమ రోజు ఉత్తర వియత్నాం భద్రతదళాలు నేలకూల్చాయి.

యనగే రాష్ట్రంమీద ఉదయం మూడు ఫెడర్ విమానాలను హానోయ్ సైన్యాలు పడగొట్టాయి మధ్యాహ్నం పోదలకులేని గూఢచారి విమానాన్ని కూల్చాయి.

దీనితో ఉత్తర వియత్నాంపై జరిగిన అమెరికా యుద్ధవిమానాల సంఖ్య 2 888 కు పెరిగింది.

22 కిలోల నల్లమందు పట్టివేత

బొంబాయిలో

బొంబాయి, మే 5

ఎయిర్ ఇండియా విమానం ద్వారా 22 కిలోల నల్లమందును దొంగతనంగా రవాణా చేయాలని ప్రయత్నించిన ఒకవింగ్ పూర్ జాతీయుడిని నేడిక్కడ కాంట్రాక్ట్ విమాన్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

అతనికి సహాయపడనిమనుమానించ బడుతున్న ఒక దుబాయ్ జాతీయుడిని కూడా కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

భారతదేశంలో కిలో నల్లమందు రు 500 రూపాయలకు దొరుకుతుండగా సింగపూర్‌లో రు 5000కు దక్కుతున్నది

సామాజిక అసమానతల నిర్మూలనే మార్క్సిజం లక్ష్యం

మార్క్స్ 150 వ జయంత్యుత్సవ సభలో శ్రీ గజేంద్ర గాడ్కర్ అభిభాషణ

న్యూఢిల్లీ మే 5

"మార్క్సిజం మూఢ విశ్వాసం కాదని, శాస్త్రీయ దృక్పథంపై ఆధారపడిన ఒకానొక ఆలోచన విధానం" అని మార్క్స్ 150 వ జయంతి ఉత్సవ సభలో ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గాడ్కర్ నేడిక్కడ స్పష్టం చేశారు.

"ఒకవైపు కుబేరులూ, మరోవైపు కడుదరిద్రులూ వున్న సమాజంలో ఆర్థిక అసమానతలను నిర్మూలించి, సమాజంలోవున్న ఒడుదుడుకులిల నివారణను లక్ష్యంగా పెట్టుకున్న" తత్వశాస్త్రమే మార్క్సిజమని స్పష్టం చేశారు.

నేషనల్ బుక్‌లట్ అధ్యక్షుడు ఏర్పాటుజేసిన కారల్ మార్క్స్ 150 వ జన్మదినోత్సవ సభలో శ్రీ గాడ్కర్ ప్రసంగిస్తూ ఆర్థిక సమానత్వ సాధనకు మార్క్స్ చూపిన బాట భారతదేశానికి కూడా దారిచూపగల దని అన్నారు.

మతాధిపతుల మతబోధన, వారిబోధనలను అనుసరించే అమాయక ప్రజా సామాన్యం గురించి, మార్క్స్ వెలిబుచ్చిన అభిప్రాయాలు అత్యధిక ప్రాధాన్యత వుందని, వర్తమాన పరిస్థితిలో, మార్క్స్ వెలిబుచ్చిన అభిప్రాయాలు దారిచూపగల భారతదేశానికి కూడా వర్తించుతాయని అన్నారు.

మొట్టమొదట, భారత ప్రజలు నేటికీ నవీన సాయుధులూనే వున్నారని ప్రజా సామాన్యంలో అమాయకత్వం ఇంకా గూడుకట్టుకొని వుందని తెల్పారు.

30 ఏండ్ల స్వాతంత్ర్యానంతరం కూడా భారతదేశంలో మత రహితరాజ్య ప్రజాస్వామ్య విధానం వెల్లువెత్తలేదని విచారం వ్యక్తం చేశారు పురాతన కాలం నుండి దోపిడింపబడుతున్న, అనగనింత అనుకున్న మతం, మతాధిపతులు ఇంకా అమలులోవున్నారు నలిగంగా దేశప్రజలు విధిత తెలియకుండా వున్నారు.

వివిధ పార్లమెంటరీ ఉపసంఘాల అధ్యక్ష పదవులు

న్యూఢిల్లీ, మే 5

ప్రయివేటు సభ్యుల వార్షిక కమిటీ అధ్యక్షునిగా సంకాలు కాపనపతా మాజీ స్పీకరు శ్రీ జి. ఎస్ ధిల్లాన్ నియమించబడవచ్చునని తెలుస్తున్నది

ప్రస్తుతం అధ్యక్షుడుగా ఉన్న శ్రీ డి. ఎస్. తివారీ రెండుసార్లు వరుసగా ఈ పదవిని నిర్వహించినందువల్ల ఈ పదవినుండి తప్పుకుంటున్నారు.

అంచనాల కమిటీకి శ్రీ పి. వెంకటసుబ్బయ్య, పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి శ్రీ ఎమ్. ఆర్. మసాని తిరిగి అధ్యక్షులుగా నియమించబడగలరని తెలుస్తున్నది.

ప్రథమ బ్రిటిష్ గుండెమార్పిడి రోగి

లండన్, మే 5

బ్రిటన్‌లో ప్రథమంగా గుండె మార్పిడి చికిత్స జరిగిన 45 సంవత్సరాల వ్యక్తుడు ప్రెడిన్ వెస్ నేడు మంచివిశ్రాంతిగా వున్నాడు అయినప్పటికీ జరిగి యింకా 24 గంటలు కూడా కాలేదు.

గతరాత్రి వక్షు వ్యర్థంగా వెళ్ళుడు పెట్టబడ్డ అయన తెలియజేశారు. అయనకు ఒక బ్రిటిష్ వ్యక్తి గుండెను అమర్చారు.

ప్రెడిన్ వెస్ పరిస్థితి మిగుల సంతృప్తికరంగా వున్నట్లు డాక్టర్లు వెల్లడించారు

ఆంధ్రా సర్కిల్ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఒంగోలు పోస్టులు సూపర్న్యూమరీ చర్యలకు నిరసనగా: అన్ని కేంద్రాల్లోనూ నూటికి నూరుపాళ్లు జయప్రదం

హైదరాబాద్, మే 4

ఆంధ్ర సర్కిల్‌లోని 18 డివిజన్లలో పనిచేసే పోస్టల్ ఉద్యోగులు నేడు నిరవధిక పనినిలుపుదల సమ్మెను జయప్రదంగా సాగించారు సమ్మెలో నూటికి నూరుపాళ్ళు మూడవతరగతి ఉద్యోగులు పోస్టుమెన్, నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొంటున్నారు

ఒంగోలు పోస్టల్ సూపర్న్యూమరీ అధ్యక్షులకు నిరసనగా యీ సమ్మె జరుగుతున్న విషయం పాఠకులెరిగినదే.

సమ్మె నూటికి నూరు పాళ్ళు జయప్రదం అయ్యిందని ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు తెలియజేశారు

సమస్యా పరిష్కారానికి తర్జనభర్జనలు సాగుతున్నాయి, రేపుగూడా తర్జనభర్జనలు కొనసాగుతాయి

విజయపురిలో

ఒంగోలు పోస్టల్ సూపర్న్యూమరీ అధ్యక్షులకు నిరసనగా విజయపురిలో తపాలాఉద్యోగుల సమితిపక్షం ఉద్యమం జయప్రదంగా సాగుతున్నది.



"పృథివీశికి బంగారు నగలకన్నా పొంగారు చిరునవ్వే మిన్న" అన్న సత్యాన్ని చిరుజల్లు పరచే కుటుంబ గాథ....

జెమినీ వారి

భవే కోడళ్ళు

దర్శకత్వం...కె.బాలచందర్

నేడే చూడండి!

ఒరిస్సాలో బంజర్ల పంపకానికైఆందోళన

మే 12 నుండి చేబట్టేందుకు కమ్యూనిస్టుపార్టీ, కిసాన్ సభల నిర్ణయం

కటక్ మే 4

ఒరిస్సా రాష్ట్రంలో వృధాగా పడివున్న 40 లక్షల ఎకరాల బంజరు భూములన్ని భూములేని పేదరైతులకు పంచాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఈనెల 12 వ తేదీనుండి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పెద్దఎత్తునసారాహారదీక్షలనుఒరిస్సాకమ్యూనిస్టుపార్టీ కిసాన్ సభలు సంయుక్తంగా నిర్వహించేందుకు నిర్ణయించాయి

బలాసోర్‌జిల్లా దాంద్‌బలిలో మే 12 వ తేదీన సదీక్ష నిర్వహింపబడుతుంది. అనంతరం వివిధ శాఖలలో వివిధ ప్రాంతాలలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళనలు చేపట్టబడతాయి. పూరి, గంజాం, మయూర్‌భంగ్, ధెంకనల్, కటక్‌పూర్ జిల్లాలలో సత్యాగ్రహాలు జరుగుతాయి.

ఉబ్బసానికి కొత్త చికిత్స

ఢిల్లీ వైద్యుని ప్రయోగాలు

న్యూఢిల్లీ, మే 5

ఇక్కడి పటేల్‌చెస్ట్ సంస్థ వైద్యుల ప్రయోగాల మూలంగా 'ఉబ్బస' వ్యాధికి కొత్త చికిత్సా విధానం కనిపెట్టబడింది.

ఉబ్బస వ్యాధితో బాధపడే లక్షలాది వ్యక్తులకు ఈ నూతన చికిత్స మూలంగా అతి త్వరగా ఉపశమనం పొందగలిగే అవకాశం కల్పిస్తోంది.

చెస్ట్ సంస్థకు చెందిన డాక్టర్ డి. ఎస్. శివపురి, ఉదయ ప్రకాశ్‌పటేల్ ఎన్నో సంవత్సరాలు రోగులపై పరిశోధనలు జరిపిన అనంతరం ఈ నూతన చికిత్సా విధానాన్ని కనుగొన్నారు.

దాలా తీసుకొనినంతనే ఉబ్బసానుకూడా ఈ చికిత్సమూలంగా నివారింపబడవచ్చును.

శరీరంలో మెదడుకు ఊపిరి తిత్తులకు మధ్య భాగాలకు ప్రసరించినచోట ఒక ప్రత్యేకమైన పరమును మొదటపడడం ద్వారా ఈ చికిత్స జరుపబడుతుంది

పురోగతను, సుప్త భాగంలోను ఉండే పేరా సింపథెటిక్ నరాల మూలంగానే ఈ వ్యాధి దుర్లక్షణాలు బయట పడతాయని డాక్టరు శివపురి యు ఎస్. ఇ. ఇ. తెలియపరిచారు.

అయితే, 'వేగస్' నరాన్ని కోసివేయకుండా దాన్ని మెదుపర్చడంద్వారా వ్యాధి అవలక్షణాల నుండి కోరిన దాలాకాలం కాపాడటానికి అవకాశముందని డాక్టరు చెప్పారు.

ఈ చికిత్సా విధానం కొందరు ఉబ్బస రోగులపై ప్రయోగించగా వారిలో కొందరికి నయమైంది.

సోపలిస్టు న్యాయ వాదుల సంఘం

పాట్నాలో వ్యవస్థాపకం

పాట్నా మే 4

అఖిలభారత స్థాయిలో సోషలిస్టు న్యాయవాదులసంఘం గ్రాత్తగా ఆవిర్భవించింది. ఈ సంఘానికి శాస్త్రీయంగా 'భారత సోషలిస్టు న్యాయవాదుల సంఘం' అని పేరు పెట్టారు.

భారతదేశంలో సోషలిస్టు స్థాపనకు కృషియే దాని ఉద్దేశములని వ్యవస్థాపకులు చెప్పారు

ప్రఖ్యాత న్యాయవాది శ్రీ వి. వి. మోహన్ (వి యస్ వి) ప్రారంభోపన్యాసంచేస్తూ పరిపాలనాధికారుల న్యాయాలు లెంగి వుండకుండా కృషి చేయడానికే ఈసంఘాన్ని స్థాపించామని చెప్పారు.

ఈసంఘ ప్రారంభ మహాసభ రేపక్కడ జరుగుతుంది

ప్రెస్ కౌన్సిల్ నూతన అధ్యక్షుడు

న్యూఢిల్లి, మే 4

సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ యస్. రంగోపాల అయ్యంగార్ నేడు ఇండియా ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షునిగా స్వీకరించారు

హంగరీ తూర్పు జర్మనీలతో చైనా ఒప్పందం

హాంకాంగ్, మే 4

నేడు చైనా ఒకేసారి హంగరీ తూర్పు జర్మనీలతో 1965 సంవత్సరానికి వాణిజ్య ఒప్పందాలను చేసుకున్నది.

హంగరీతో చేసుకున్న ఒప్పందానికి పెకింగ్‌లోను, తూర్పు జర్మనీతో చేసుకున్న ఒప్పందానికి బెర్లిన్‌లను రు సంతకాలు జరిగాయి

ఈ విషయాన్ని చైనా న్యూస్ ఏజన్సీ యుగోస్లావియా న్యూస్ ఏజన్సీలు నేడు ప్రకటించాయి.

4 వ ప్రణాళికలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి పథకాలు

ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసులు

న్యూఢిల్లి, మే 5

నాల్గవ (గ్రామీణ) గ్రామీణ రాంతాల్లో రోడ్లు అభివృద్ధికి రు 385 కోట్లు అవసరపెట్టాలని రవాణా సాధనాల శాఖ నియమించిన కమిటీ సిఫారసు చేసింది

రోడ్ అభివృద్ధిగా మాజీ డైరెక్టర్ జనరల్ ఎ. హెచ్. ఏ నిజాం గారి కమిటీకి అధ్యక్షులు దేశంలోని 5 లక్షల గ్రామాల అవసరాలకు రానున్న 20 ఎండ్లకాలానికి మైళ్ళ కొలదీ రోడ్లు నిర్మాణం అవసరమని ఇందుకు 1400 కోట్ల అవసరం కాగలదని అన్నది.

రోడ్ అభివృద్ధిగా ఎస్ ఇంటెన్సివ్ సిఫారసు చేసిన గ్రామీణ రోడ్లలో 10 శాతం మేరకే నిర్మాణం అవుతాయని అన్నారు. కుదుకొరత ఈ పరిస్థితికి కారణమని అన్నది.

కేరళ మార్క్సిస్టు శాసన సభ్యుని సస్పెన్షన్

పార్టీ సభ్యత్వంనుండి

తిరువనంతపురం, మే 5

పార్టీ పతిరేక చర్యలకు తలపడ్డారన్న ఆరోపణలతో తిరువనంతపురం జిల్లా మార్క్సిస్టు కమిటీ కానపనక్కుడి తిరువనంతపురం మాజీ మేయరు అయిన శ్రీ కె పి గోపాల రామదాస్‌ను, మరో నలుగురిని సస్పెండ్ చేసింది.

జిల్లా కార్యదర్శి శ్రీ వి కె జోసెఫ్ ఈ విషయమై ఒక ప్రకటన చేస్తూ ఈ సస్పెన్షన్లు రాష్ట్ర కమిటీ ఆమోదం పొందినవి తెలియజేశారు.

యు. పి. లో

లక్నో, మే 4

మార్క్సిస్టు పార్టీ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పదవికి నాయకుల్ని పార్టీ ప్రాదేశిక సభ్యత్వంనుండి తొలగించింది

వారి అదేశాన్ని దిక్కరించి, కార్పొరేషన్ ఎన్నికలలో ఇండిపెండెంటు అభ్యర్థులుగా వీరు పోటీ చేశారని ప్రకటించింది.

కార్మిక సంక్షేమ నిధుల ఏర్పాటులో యజమానుల విముఖత

కలకత్తా, మే 4

వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు నూతనంగా సంక్షేమ నిధుల ఏర్పాటు విషయంలో యజమానులు ప్రతికూల వైఖరి అవలంబిస్తున్నారని కార్మిక సంక్షేమం కేంద్రంచే ఏర్పరచబడ్డ త్రైపాక్షిక కమిటీ తెలియపర్చింది

ఈ కమిటీ తన రిపోర్టును పెన్షంబర్‌లో సమర్పిస్తుందని కమిటీ అధ్యక్షుడు శ్రీ అర్ కె మాలీయ తెలియపరిచారు.

వివిధ ప్రయోజన ప్రైవేటురంగ పారిశ్రామిక సంస్థలు, గనులు మొదలగువాటిలో ఏర్పరచబడ్డ సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయబడుతున్నాయో లేవో పరిశీలించడం అవసరమని భావించేందుకు అవసరమైన సిఫారసులు చేయటం కొత్త పథకాలను ప్రవేశపెట్టే విషయంలో సూచనలు చేయటంకోసం ఈ కమిటీ ఏర్పరచబడింది

1967 లో యాజమాన్యాలు పాల్గొనే ఎడిక్ ఉద్యోగుల కార్మికుల రాష్ట్రాలకు సమర్పించింది

4 వ ప్రణాళికలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి పథకాలు

ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసులు

న్యూఢిల్లి, మే 5

నాల్గవ (గ్రామీణ) గ్రామీణ రాంతాల్లో రోడ్లు అభివృద్ధికి రు 385 కోట్లు అవసరపెట్టాలని రవాణా సాధనాల శాఖ నియమించిన కమిటీ సిఫారసు చేసింది

రోడ్ అభివృద్ధిగా మాజీ డైరెక్టర్ జనరల్ ఎ. హెచ్. ఏ నిజాం గారి కమిటీకి అధ్యక్షులు దేశంలోని 5 లక్షల గ్రామాల అవసరాలకు రానున్న 20 ఎండ్లకాలానికి మైళ్ళ కొలదీ రోడ్లు నిర్మాణం అవసరమని ఇందుకు 1400 కోట్ల అవసరం కాగలదని అన్నది.

రోడ్ అభివృద్ధిగా ఎస్ ఇంటెన్సివ్ సిఫారసు చేసిన గ్రామీణ రోడ్లలో 10 శాతం మేరకే నిర్మాణం అవుతాయని అన్నారు. కుదుకొరత ఈ పరిస్థితికి కారణమని అన్నది.

కమ్యూనిజంపై నిజలింగప్ప ఆగ్రహం

కొట్టాయం, మే 5

ప్రజాస్వామ్యంలో నమ్మకం లేని కమ్యూనిజం దేశానికి ప్రమాదకరమని అది ఉన్నంత కాలం దేశంలో మతరహిత ప్రజాస్వామ్యాన్ని దేశంలో స్థాపించడం సాధ్యంకాదని కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప నేడిక్కడ తన ఆక్రోశాన్ని వెళ్లబుచ్చారు

అలాగే పక్షపాతానికంటే మతం ఒక జాతికి ఉన్నతమైనదని పేర్కొంటూ జాతి మతతత్వం దేశానికున్న మరో ప్రమాదమని నేడిక్కడ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రారంభ సమావేశాలలో ప్రసంగిస్తూ చెప్పారు

అందువేత ప్రజలకు ఈ ప్రమాదాలను తెలియజెప్పి ప్రజలు ఈ ప్రమాదాలను దేశంనుండి తొలగించేటట్టు చేయడమే కాంగ్రెసువారి కర్తవ్యమని నిజలింగప్ప కాంగ్రెసు కార్యకర్తలకు హితోపదేశ చేశారు

ఐక్యసంఘటన ఎదుర్కొన్నిచ్చిన విధిలిస్తూ తమకు సాంఘిక ప్రజాస్వామ్య ప్రతిపత్తులుగాక మతతత్వాలను కమ్యూనిజంపై ఆధారపడి చేస్తున్నందువలనే ఐక్య సంఘటన ఎదుర్కొవాలనే కాక అన్ని రాష్ట్రాలలోనూ ప్రజలలో వ్యతిరేక ప్రజలకున్నదని అని తామెంతవరికీ సంతృప్తి కలిగించే ఎదయంగని కాంగ్రెస్ అధ్యక్షులు పోల్చిన్నట్టు చెప్పుకున్నారు

ఒక స్థిరమైన రాజకీయసంఘ లేనందే కేరళం కాంగ్రెసుపై ద్వేషం పెంచి ఎప్పుడు కమ్యూనిస్టులు అన్ని ఐక్యసంఘటన ఎదుర్కొవాలని ప్రజలు సమస్యలు చేసారని కేరళ ముఖ్యమంత్రి ఎన్నికలు రాష్ట్రాన్ని ఉపన్నిలు ఋణాలు పరిదాయిని నిజలింగప్ప అన్నారు

యుగోస్లావియా విముఖత

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ పట్ల

బెల్‌గ్రేడ్ మే 4

మాస్కోలో జరిగే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభకు 'ఆహ్వానాలు' యుగోస్లావియా పార్టీ అంగీకరించలేదు, ఈ విషయాన్ని నేడాక ప్రకటనద్వారా ఆ పార్టీ తెలియజేసింది

ఏప్రిల్ 28 నుండి మార్చి 5 వ తేదీ వరకు జరిగిన మహాసభ నిర్వహాక సమావేశానికి హాజరయిన వార్తలలో మెజారిటీ పార్టీలు, "1960 లో మాస్కోలో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభలో తమపై చేసిన అక్రమ నిందారోపణలను ఉపసంహరించు కోవడానికి సిద్ధం గాక పోవడం" తమ ఈ నిర్ణయానికి కారణమని యుగోస్లావియా తెలిపింది.

1960 లో యుగోస్లావియాపై చేసిన విమర్శలను ఉపసంహరించుకోలేక పోవడమేగాక సామాజ్యవాద వ్యతిరేక ఐక్యతను సాధించడానికి గతంలో జరిగిన సమావేశం దాకా జరిగే సంఘటనల పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అభిప్రాయ పడింది.

సోవియట్ - జెక్ నాయకుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు

40 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం కావాలన్న జెకోస్లావేకియా అభ్యర్థనకు సోవియట్ సమ్మతి

మాస్కో, మే 4

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డూబ్‌చెక్ నాయకత్వాన వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం ఈరోజు సోవియట్ నాయకులతో ముఖ్యమయిన ఆర్థిక, రాజకీయ సంభాషణలు జరిపింది.

జెక్ ప్రతినిధివర్గంలో డూబచెక్‌తోపాటు, జెకోస్లావేకియా ప్రధాని ఓల్డ్రిచ్ చెర్నిక్, జాతీయ రక్షణ అధ్యక్షుడు జోసెఫ్ స్మర్కోవస్కీ, స్లోవక్ పార్టీ నాయకుడు వాసిలీ బిలాక్ వున్నారు.

ఈ ప్రతినిధి వర్గానికి సోవియట్ అగ్రనాయకులు స్వాగతం మిద్దాను సౌహార్ద పూరిత సంభాషణలు జరపటానికి జెక్ ప్రతినిధివర్గం మాస్కో వచ్చింది 'టాస్' ప్రకటించింది

క్రెమ్లిన్‌లో జరిగిన సంభాషణలలో సోవియట్ తరపు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, ప్రధాని కొసిగిన్, అధ్యక్షులు పోడోర్నీలు పాల్గొన్నారు.

సంభాషణలకు ప్రత్యేకంగా ఎజెండా అంటూ ఏమీలేదు అయిన రాజకీయాలు గురించి చర్చలు జరిగాయి

40 కోట్ల డాలర్ల మేరకు విదేశీమారక ద్రవ్యాన్ని సోవియట్ యూనియన్, జెకోస్లావేకియాకు సాయంగాయివ్వటానికి సమ్మతించినట్లు తెలుస్తోందని వర్గమదేశాల వార్తాసంస్థ ఏపి కథనం అంటున్నారు.

తమ దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం కావాలని జెక్ నాయకులు యాచనంకోరినట్లు తెలుస్తోంది.

బంగారు కంట్రోలు ఉత్తర్వుల స్థానే సమగ్ర బిల్లు

న్యూఢిల్లి, మే 5

బంగారు కంట్రోలు ఉత్తర్వులస్థానే ప్రతిపాదించ తలపెట్టిన సమగ్ర బిల్లు వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని తెలుస్తున్నది.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఈ బిల్లును ప్రవేశపెట్టాలని ఆర్థికమంత్రిత్వశాఖ లోగడ ఆశించింది.

అయితే ఈ బిల్లుపై ఇంకా చర్చించ వలసివుండి అందువల్ల పార్లమెంటు శీతాకాల సమావేశం దాకా ఆగితే మంచిదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అభిప్రాయ పడింది.

అధికారవర్గాల్లో మోపగిందాడనే నేరంపై విక్రయించిన మువ్వన్ల జాయా, తిప్ప సముద్రం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు విచారించారు

యుగోస్లావియా విముఖత

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ పట్ల

బెల్‌గ్రేడ్ మే 4

మాస్కోలో జరిగే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభకు 'ఆహ్వానాలు' యుగోస్లావియా పార్టీ అంగీకరించలేదు, ఈ విషయాన్ని నేడాక ప్రకటనద్వారా ఆ పార్టీ తెలియజేసింది

ఏప్రిల్ 28 నుండి మార్చి 5 వ తేదీ వరకు జరిగిన మహాసభ నిర్వహాక సమావేశానికి హాజరయిన వార్తలలో మెజారిటీ పార్టీలు, "1960 లో మాస్కోలో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభలో తమపై చేసిన అక్రమ నిందారోపణలను ఉపసంహరించు కోవడానికి సిద్ధం గాక పోవడం" తమ ఈ నిర్ణయానికి కారణమని యుగోస్లావియా తెలిపింది.

1960 లో యుగోస్లావియాపై చేసిన విమర్శలను ఉపసంహరించుకోలేక పోవడమేగాక సామాజ్యవాద వ్యతిరేక ఐక్యతను సాధించడానికి గతంలో జరిగిన సమావేశం దాకా జరిగే సంఘటనల పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అభిప్రాయ పడింది.

విషాదాంత వివాహాలు

కాన్పూర్ మే 4

ఉత్తరప్రదేశ్ లోని అయ్యర్‌పూర్ కాపేర్‌లోని ఒక గ్రామంలో వివాహమహోత్సవంలో అగ్నిప్రమాదం సంభవించి పెండ్లికూతురు అదిపెళ్ళివారికి చెందిన ముగ్గురు వ్యక్తులుమరణించిన విషాద సంఘటన ఒకటి తెలియవచ్చింది

ఈ గ్రామం కాన్పూర్‌కు 20 మైళ్ళ దూరంలో ఉంది. వందమంది ఉన్న దిన్నా అంటుకుని మండటం అతివేగంగా వ్యాపించడం మూలంగా ఈ అగ్నిప్రమాదం సంభవించిందని తెలుస్తోంది

పెండ్లికూతురుగాక ఆమె పోషకుడు ఆమె పోషకి, వారి మాతా ఎనిమిది మంది అగ్నికి ఆహుతయ్యారని వార్త తెలియచేసింది.

పొట్నూదగ్గర ముగ్గురి మృతి

పాట్నా, మే 5

రాయ్‌పూర్‌నుండి పాట్నాకు ఒక వివాహ బృందాన్ని తీసుకువెళుతున్న ఒక బస్సు ఈ పట్టణం ఇక్కడకు 70 మైళ్ళ దూరంలో ఒక అన్నును ఢీకొనగా ఆ బృందంలో ముగ్గురు చనిపోయారు మరో 4 గురు గాయపడ్డారు.

గాయపడినవారిని పాట్నా వైద్యకళాశాల హాస్పిటల్‌లో చేర్చారు అందులో ఒకరి పరిస్థితి తీవ్రంగావుంది

కార్మికసమస్యలపై పరిశీలనా సంఘ చర్చలు

ప్రభుత్వాధికారులతో

న్యూఢిల్లి మే 4

శ్రీ వి. వి. గిరి, దత్తాత్రేయ దత్తాత్రేయ కార్మిక వ్యవహారాల పరిశీలనా సంఘం నేడు దేశరాజధాని విద్యుత్ నీటి పారుదల పారిశ్రామికాభివృద్ధి పథకాలు రంగాల పరిశ్రమల రంగంలో కార్మిక సమస్యలపై చర్చించింది

ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. యస్ బాంధూ తమ అభిప్రాయాన్ని ఇలా చెప్పారు:

"కార్మికుల ప్రధాన సమస్యలు ప్రభుత్వ రంగాలలో సరిగా పరిష్కరించలేక పోతున్నాయి. కనీస వేతనం ఎత్తివేత కొనసాగించే అదే పద్ధతిగా అమలు పరచినట్లే అమలుచేయాలి

"బోనసుచట్టంలో వివరించిన ప్రకారం బోనసుచెల్లింపు కార్మికులకు లాభదాయకమే కాని కనీస వేతనం ఎత్తివేతకంటే తీరాలను 4 రెట్లు పెంచడం ఉత్తమం బోనసు నికర లాభాలుండి యాన్యూటీ బోనసు గురించి వచ్చే తగాదాలను నివారించాలి (పేడ్ యూనియన్లు ఒకటికంటే ఎక్కువ ఉండకూడదనే రూలు ఉండరాదు. (పేడ్ యూనియన్లలో పర్మనెంట్‌ని గురించేటట్టు ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల అధికారాలు ఉండాలి"

విద్యుత్ నీటిపారుదలరంగాల కార్యదర్శి శ్రీ కె. ఎ. నాథ్ తన అభిప్రాయాన్ని ఇలా చెప్పారు:

"కాంట్రాక్టు లేదు కాన్సాలిడేటెడ్ అందువేత వారికి మూడుముడి ఎలి వేతనాలు కల్పించడం కష్టం."

కాయితపరిశ్రమల నిర్మాణాల మేనేజింగు డైరెక్టరు ఇలా చెప్పారు.

హిందూస్థాన్ అనేది రాజకీయ పార్టీల ప్రోత్సాహంతో జరిగేదికాదు. కార్మికుల కష్టాలను ఎత్తిచూపించేది"

కార్మిక వ్యవహారాల పరిశీలన సంఘం వచ్చినవారం యజమానులు, కార్మికుల ప్రతినిధులతో సంప్రదించినట్లు జరుపుతుంది.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

కాంగ్రెసును పునర్జీవింప జేయటానికేనని నిజలింగప్ప

కోయంబత్తూరు, మే 4

మే 27, 28 తేదీలలో మైసూరు ముఖ్యమంత్రి తాను పదవినుండి దిగిపోతానని కాంగ్రెసు అధ్యక్షుడు నేడిక్కడ చెప్పారు

కాంగ్రెసును అశక్తంకాకుండా చేయడానికి తాను నిష్క్రమణాన్ని తీసుకున్నానని కొచ్చిన్‌కు వెళ్ళిన సందర్భంలో నేడిక్కడ కాంగ్రెసు వారితో మాట్లాడుతూ అన్నారు ఈ విషయాన్ని చెప్పారు.

కాంగ్రెసును పునర్జీవింపజేయటానికై తాను దేశమంతా తిరిగి కృషి చేస్తానని చెప్పారు.

వివిధ రాష్ట్రాలలోని ఐక్య సంఘటనలు వివిధ అవస్థలవల్ల దేశంలోని ప్రధాని నాయకులు కాంగ్రెసువైపుకి మొగ్గారని అన్నారు అన్నారు.

ఈ వెలాలయిలోను హర్యానా వెళ్ళి అక్కడి పరిస్థితులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు హర్యానాలో కాంగ్రెసుకు మంచి భవిష్యత్తుకన్నదని కూడా అన్నారు చెప్పారు.

బెంగాల్‌లో సమిష్టి కృషి అవశ్యకత

ఆర్. ఎస్. పి. నాయకుని అభిప్రాయం

కలకత్తా, మే 4

పశ్చిమబెంగాల్‌లో ఏ రాజకీయపక్షమూ ఒంటరిగా ఏమీచేయలేదనీ కాబట్టి అందరూ కలసి ఐక్యంగా కృషిచేయటంవల్లనే మధ్యంతర ఎన్నికలలో ఐక్య సంఘటన గెలుపు సాధించవచ్చనీ ఆర్ ఎస్ పి ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి నేడిక్కడన్నారు

కలకత్తా ఎస్ ప్లానేడ్‌లో సమావేశంలో అయన మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు

మధ్యంతర ఎన్నికలలో ఐక్యసంఘటన గెలవటం అంత సులభమేమీ కాదని అయన చెప్పారు కేంద్రంలో రాష్ట్రాలలో శక్తివంతమైన సహకారం ఎలా వుండాలో చెప్పటం కన్నమని అయన అన్నారు

వీధి సంఘటనలు చేయటంలో ఐక్యసంఘటనలోని పార్టీలన్నీ ఎక్కువ చురుకుగా పాల్గొంటాయనీ ఇది తెలిపేస్తుందనీ అయన అన్నారు

ప్రతి రాజకీయపక్షమూ తన బలాన్ని చూపిస్తూనే అందరూ వేసుకుంటున్నాయనీ అయితే వారు తమ విశ్వ బలాన్ని తమ సమిష్టి ప్రయోజనాన్ని పణముగా అందరూ వేసుకున్నట్లయితే వీధి కేరాటాలు ఎక్కువ అంగీకారం కుదరటం సులభమనీ అయన అన్నారు

క్రిందటి సంవత్సరం జోతిబాసుకు కాంగ్రెస్ వ్యతిరేకతవల్ల ఉపయోగపడ్డ ఈ సంవత్సరం తగ్గిందనీ అన్నారు

ఐక్యసంఘటన నాయకత్వం మనిషి దాన్ని తమ బలాన్ని తమ సమిష్టి ప్రయోజనాన్ని పణముగా అందరూ వేసుకున్నట్లయితే వీధి కేరాటాలు ఎక్కువ అంగీకారం కుదరటం సులభమనీ అయన అన్నారు

క్రిందటి సంవత్సరం జోతిబాసుకు కాంగ్రెస్ వ్యతిరేకతవల్ల ఉపయోగపడ్డ ఈ సంవత్సరం తగ్గిందనీ అన్నారు

హరిజనోద్ధరణకు సాంఘిక విప్లవం

కేంద్ర ఆహారమంత్రి ఉద్ఘాటన

అహమ్మదాబాదు మే 4

హరిజనోద్ధరణకు మనదేశంలో సాంఘిక తిరుగుబాటును తీసుకువలసిన అవసరం చాలా ఉన్నదని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగజ్జీవనరాం నేడిక్కడ చెప్పారు

హరిజన తదితర పేదప్రజలాలనంతు అధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ జగజీవనరాం ఇంకా ఇస్తామిడుగుబాటు కంటే పెద్దతిరుగుబాటు మనదేశంలో హరిజన ఉద్ధరణకు అత్యంతావశ్యకమన్నారు.

ఎక్కువ వసతులలవారినిహరిజనులవారి పని విడుదలగా గాని నాయకులుగాని ఎన్నుకొంటే వారుహరిజనులకు తగిన మేలు చేయలేరని అందువేత హరిజనులకు హరిజన నాయకులే అవసరమనిపూనా ఆయన అన్నారు

ఆంధ్ర ప్రదేశ్‌లో హరిజనవాడల సజీవ దహనోదంతాన్ని ప్రస్తావిస్తూ ఆయన హరిజన బోధనా బలవదాంటే అలాటి త్యాగాలు చెల్లుబడితేనా సిద్ధపడి హరిజనులు తమను దాటుకు తీసుకురావాలని శ్రీ జగజీవనరాం ఉద్ఘాటించారు

దేశంలో ఒక మలంవాడు మరోమలం వారిని అలా అంగదొక్కటం కొనసాగిస్తూ నాయకోపదేశం రావలసినదేకల్లు అని శ్రీ జగజీవనరాం వక్కాణించారు.

8 మంది అడిషనల్ జడ్జీలకు ఒకేసారి పర్మనెంటు హోదా

కలకత్తా హైకోర్టులో

కలకత్తా మే 4

కలకత్తా హైకోర్టులోని 8 మంది అదనపు జడ్జీలను పర్మనెంటు జడ్జీలుగా రాష్ట్రపతి నియమించినట్లు హోంశాఖ నేడు వెల్లడించింది.

ఆటోమేషనుకు రైల్వే ఫెడరేషను ఆమోదించదు

ప్రధానకార్యదర్శి ప్రకటన

జగాయిల్, మే 5

రైల్వేరిక్రూట్ మెంటులో కంప్యూటర్ల వినియోగానికి ఆటోమేషనుకు తమ సంఘం ఆమోదించదని వచ్చిన వార్తలు నిజం కావని అఖిల భారత రైల్వే ఫెడరేషను ప్రధానకార్యదర్శి శ్రీ సీఎస్ ఆల్వారిస్ నేడిక్కడ అందించారు

అయిన ఇక్కడ రైల్వే ఉద్యోగుల మహాసభలో ప్రసంగిస్తూ. రైల్వేఅధికారులు అలాటి తప్పుడు వార్తలు గెజిట్‌లో ప్రకటించడం ద్వారా ఆపార్టాలు సృష్టిస్తున్నారని అయన అన్నారు

ఆటోమేషన్, రిక్రూటింగ్ మెంటులను కాంట్రాక్టు కూలీ పద్ధతులను ఎదుర్కొనడంలో రైల్వే ఉద్యోగులు చాలా ఐక్యతతో పోరాడాలని అయన కార్మికులను హెచ్చరించారు.

ఆగ్నేయాసియాలో అశాంతికి కారణం కమ్యూనిజమేనట!

డీన్‌రస్క్ వాదన

వాషింగ్టన్, మే 4

ఆగ్నేయాసియాలో అశాంతికి కారణం కమ్యూనిస్టుల దౌరకాపేసరి కమ్యూనిస్టుల దౌరకాపు అగిన దక్షిణ వియత్నాంలోనే గాక మిగతా దేశాల్లో కూడా అశాంతి ఏర్పడుతుందని మెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అన్నారు.

ఈ సందర్భంగా అయన థాయిలాండ్, లావోస్, కాంబోడియా దేశాలను పేర్కొన్నారు

పారిస్‌లో జరిగిన వియత్నాం శాంతి చర్చలపట్ల అమెరికా వైఖరి గురించి కాలిఫోర్నియా వివరంగా చెప్పవలసిన అన్నారు.

వియత్నాంలో సంప్రదింపులద్వారా శాంతిని అమెరికా కోరుకున్నదని అన్నారు

ఉపాధ్యాయ హత్య కేసు

ఇరువురు వ్యక్తులపై చార్జిషీటు దాఖలు

న్యూఢిల్లి మే 4

ఏప్రిల్ 11 వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో కడుపునొప్పి రైలులోంచి పడి ఒకఉపాధ్యాయుడూ మరణించిన కేసులో ఇరువురు పోలీసులు మరణించిన ఉపాధ్యాయుడు శ్రీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ మృతికారణమనే నేరంపై ఇద్దరు వ్యక్తులపై నేడు దారిణాసిక్షిల్లా అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో సి. బి. ఐ. కేసును దాఖలు చేసింది.

రామ్‌లాల్ భాగ్‌లాల్ అనే ఈ ఇద్దరు వ్యక్తులూ శ్రీ ఉపాధ్యాయ సామాన్లను దొంగిలించే వియత్నం అయినను పడ్డట్టు పోలీసు సుంది తెలిపిన పడ్డారని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

అస్వస్థులిద్దరూ రైల్వేలో దొంగతనాలు చేసే పాలదొంగలేనని, ఇప్పటికే వారు 7, 8 సార్లు దొంగతనాలు చేసినట్లు అనుమానించారని అధికార పరంపరంగా వచ్చిన సమాచారం తెలిపింది.

వారిపుడు గాక ఒక శ్రీనివాస్ మరికొందరు పైమాటా ద్వారా పెట్టబడింది. శ్రీ ఉపాధ్యాయుడు దొంగిలించే అదిక సామానులు అస్వస్థుల వద్ద దొరికాయని సమాచారం తెలియపరిచింది

ఖాళీపనిపను స్థానే గ్రామీణ ఉద్యోగ కమిషను

ఉన్నతాధికారుల కమిటీ సిఫార్సు

న్యూఢిల్లి మే 4

ఖాదీ గ్రామోద్యోగ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడానికి స్వతంత్ర (ఎలక్ట్రికల్ గ్రామీణ ఉద్యోగ కమిషను నొకదానికి స్థాపించాలని పెట్రోలియం మంత్రి ఆలోక్ మహాజా నాయకత్వాన ఏర్పాటైన ఉన్నతాధికార కమిటీ సిఫార్సు చేసింది.

ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ నిర్వహణలో లోపాలు కొన్నిటిని సరిచేసేందుకని ఉన్నతాధికార కమిటీ ఆలోచన్ కమిటీ ప్రణాళికా సంఘానికి చేసిన సిఫార్సుపై ఈ ఉన్నతాధికార కమిటీ 1968 లో నియమించబడింది.

ఈ కమిటీ ప్రణాళికాసంఘ స్థానంలో పనిచేయాలనిఇందుకే పంచాయితీరాజ్ మంత్రి ఆధ్వర్యంలో అనుకూల సమన్వయాధికారి కమిటీ ఏర్పడాలనీ ఈ సిఫార్సులో పేర్కొన్నారు.

సోవియట్ - జెక్ నాయకుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు

40 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం కావాలన్న జెకోస్లావేకియా అభ్యర్థనకు సోవియట్ సమ్మతి

మాస్కో, మే 4

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డూబ్‌చెక్ నాయకత్వాన వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం ఈరోజు సోవియట్ నాయకులతో ముఖ్యమయిన ఆర్థిక, రాజకీయ సంభాషణలు జరిపింది.

జెక్ ప్రతినిధివర్గంలో డూబచెక్‌తోపాటు, జెకోస్లావేకియా ప్రధాని ఓల్డ్రిచ్ చెర్నిక్, జాతీయ రక్షణ అధ్యక్షుడు జోసెఫ్ స్మర్కోవస్కీ, స్లోవక్ పార్టీ నాయకుడు వాసిలీ బిలాక్ వున్నారు.

ఈ ప్రతినిధి వర్గానికి సోవియట్ అగ్రనాయకులు స్వాగతం మిద్దాను సౌహార్ద పూరిత సంభాషణలు జరపటానికి జెక్ ప్రతినిధివర్గం మాస్కో వచ్చింది 'టాస్' ప్రకటించింది

క్రెమ్లిన్‌లో జరిగిన సంభాషణలలో సోవియట్ తరపు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, ప్రధాని కొసిగిన్, అధ్యక్షులు పోడోర్నీలు పాల్గొన్నారు.

సంభాషణలకు ప్రత్యేకంగా ఎజెండా అంటూ ఏమీలేదు అయిన రాజకీయాలు గురించి చర్చలు జరిగాయి

40 కోట్ల డాలర్ల మేరకు విదేశీమారక ద్రవ్య

విశాలాంధ్ర

1968, మే 6 సోమవారం

పారిస్ సంప్రదింపులు

పారిస్ నగరంలో శాంతి చర్చలు ప్రారంభించేందుకు ఉత్తర వియత్నాం - అమెరికా ప్రభుత్వాలు రెండూ అంగీకరించాయి సంప్రదింపుల స్థలం నిర్ణయించడంలో ఉభయులమధ్య దాదాపు నెలరోజులపాటు సాగిన తర్జన భర్జనలు ఎట్టకేలకు ముగిసినందుకు శాంతికాముక ప్రజలందరూ హర్షించుతారు.

ఈ విషయంలో ఉభయుల అంగీకారాన్ని పొందడానికి ఐక్య రాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్ అత్యంత నైపుణ్యంతో రాయబారాలు జరిపారు. జయప్రదమైన ఆయనకృషిని విజ్ఞులంతా అభినందించుతారు.

ఈనెల 10-12 తేదీలమధ్య పారిస్ నగరంలో ఉత్తర వియత్నాం - అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశ మౌతారనీ అందుకవసరమైన ఏర్పాటులను ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్నదనీ వార్తలు తెలుపుతున్నాయి.

ఐతే శాంతి సంప్రదింపులు గిట్టని అమెరికన్ ప్రభుత్వ వర్గాలు కొన్ని అవసవ్య సూచనలను అపుడే ప్రచారంలో పెట్టాయి అమెరికాతోపాటు సైన్యాలనుపంపి వియత్నాం యుద్ధంలో పాలొంటున్న దేశాల ప్రతినిధులు కూడ శాంతి సంప్రదింపులలో భాగస్వాములు కావాలని లోగడ వితండవాదం చేశాయి. దక్షిణ వియత్నాంలోని కాబేదారీ ప్రభుత్వంకూడ పారిస్ స్థల నిర్ణయాన్ని ఆమోదించినట్లుగా ఇపుడు అమెరికా రేడియో ప్రసారం చేస్తున్నది

ఇలాంటి వితండ వాదనలను లేవదీయడంలో అమెరికన్ యుద్ధోన్మాదుల దుష్టబుద్ధి ద్యోతక మవుతుంది ఆస్ట్రేలియా, న్యూజిలాండు ఫిలిప్పైన్స్, దక్షిణ కొరియా, మలేషియా వగైరా దేశాలలోని ప్రతీమాతక ప్రభుత్వాలు తమసేనలను జాన్సన్ పిలుపు వందుకునే తోడు వంపాయనడంలో సందేహం లేదు ఆదేశాల ప్రతినిధులుకూడ సంప్రదింపుల్లో పాల్గొనాలని వాదించడమంటే శాంతి చర్చలకే విఘాతం కలిగించినట్లవుతుంది అమెరికా దాని తాబేదార్లు యిపుడు విజేతలుగా శాంతి సమావేశానికి వెళ్ళడంలేదు. అందుచేత సైన్యాలను పంపిన దేశాలన్నీ పారిస్ చర్చల్లో పాల్గొనాలనేసమస్యే వుదయించదు

చిన్నదేశమైన వియత్నాంపై పన్నెండేళ్ళుగా అమెరికా దురాక్రమణ యుద్ధం జరుపుతున్నది. తనకు తాబేదార్లుగా వున్న ప్రభుత్వ సేనలన్నిటినీ అమెరికాయే యుద్ధభూమిలో దించింది. ఐనప్పటికీ అమెరికన్ యుద్ధోన్మాదుల దుష్టపథం నెరవేరలేదు "దావు తప్పి కన్ను లొటపోయిన చందం"మయింది అమెరికాలోనే ప్రజా వ్యతిరేకతను, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనవలసివచ్చింది.

కాబట్టివిజేతగాకాక, వస్తుతఃవూనిమంది బయటపడేందుకుశాంతి సంప్రదింపులకు జాన్సన్ తలవాంచాడనే సత్యాన్ని గుర్తించితే, అమెరికా ప్రభుత్వవర్గాలుచేస్తున్న వితండవాదమంతాసటాపంచరై పోతుంది

అలాగే పారిస్ సంప్రదింపుల్లో పాల్గొనేందుకు దక్షిణ వియత్నాం తాబేదారీ ప్రభుత్వ ప్రతినిధులకు ఏలాంటి హక్కులేదు ఏమంటే వారు అమెరికన్ తాబేదారులేగాని దక్షిణ వియత్నాం ప్రజా ప్రతినిధులు కారని. జాతీయ విముక్తిసంఘటన ఏనాడో నిరూపించింది ఈ మధ్య వియత్‌మిన్ గెరిల్లా దళాలుసాధించిన విజయాలే అందుకు ప్రత్యక్ష నిదర్శనమని చెప్పవచ్చు.

పన్నెండేళ్లుగా సాగినమారణహోమాన్ని ఆపుజేసి వియత్నాం ప్రజలంతా శాంతి సౌఖ్యాలను అనుభవించాలనేది ప్రపంచప్రజలందరి ఆకాంక్ష అందుకే పారిస్ సంప్రదింపులు జయప్రదం కావాలని కోరుతున్నారు అమెరికా ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు యుద్ధభూమినుండి బయటపడాలని కోరుతున్నారు ఇప్పటికైనా అమెరికన్ ప్రభుత్వవర్గాలు శాంతిసంప్రదింపులకు విఘాతం కలిగించే దుష్టపథాలను విరమించు కోవాలని హెచ్చరించుతున్నాం.

రిబేటు రద్దుతో చేనేత పరిశ్రమలో తీవ్ర సంక్షోభం

ప్రాథమిక సొసైటీలకు రు. 70 లక్షల రిబేటు బకాయి చెల్లించాల్సిన వైనం

చేనేత కాంగ్రెస్ నాయకుల శుష్కవాదనలు

గత సంవత్సరం ఏప్రిల్ నుండి రాష్ట్ర ప్రభుత్వం, రిబేటు రద్దుచేసింది ఆనాటికి ప్రాథమిక సొసైటీలకు దాదాపు 70 లక్షల రూపాయలు రిబేటు బకాయిపడింది రిబేటు పోయాక సొసైటీల వ్యాపారంలో తీవ్రమైన మాంద్యం ఏర్పడింది కొన్ని సొసైటీలు మూలపడ్డాయి మరికొన్ని సొసైటీలు సభ్యులందరికీ పనులు చూపలేకపోయాయి యీ విషయంలో చేనేత కాంగ్రెసు నాయకుల ధోరణి చేనేత పనివారకు హానికలిగించేదిగావుంది. రిబేటును రద్దుచేసి - వేరు పనులుచేయాలని కలిగించమన్నారు. కాని రిబేటు రద్దయిన తర్వాత - చేనేత పరిశ్రమ మరింత దిగజారిపోయి - చేనేత పనివారలు ఆకలి మంటలతో అలమటించిపోతున్నారు.

చేనేత పరిశ్రమను మనదేశానికి స్వాంతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన పరిశ్రమను చేనేత పరిశ్రమను రెండు వందల కోట్ల ప్రజలు యీ వృత్తిపై ఆధారపడి జీవించుచున్నారు స్వరాజ్యంవచ్చి ఇరవై సంవత్సరాలు గడిచినా భారతదేశ పాలకులు ధనస్వామిక అర్థిక విధానంఅవలంబించుట వలన ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచలేకపోయారు. దేశంలో చదువుకొనిన నిరుద్యోగులూ అర్ధ నిరుద్యోగులూ కోట్లకొలది తయారగుచున్నారు. ఇట్టి పరిస్థితుల్లో 2½ కోట్ల జనాభా జీవనం కొనసాగిస్తూ వున్న చేనేత పరిశ్రమను కాపాడుకోవలసిన అవసరం యెంతైనా వున్నది. అయితే చేనేత కూడా యెన్నో క్లిష్టసమస్యల నెదుర్కొంటూ దిన దిన గండంగానే మనుగడగుచున్నది. చేనేతవారు తమ నెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘాలుగా యేర్పడి పోరాడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్నది చేనేత పనివారలకున్న ప్రజాసమూహాలలో చేనేత సంఘం చేనేత కాంగ్రెస్ ప్రధానమైనవి

చేనేత ప్రజల కొర్కెల కొరకూ చేనేత పరిశ్రమ రక్షణకొరకూ పోరాడుతూ వుద్యేమములో 1965 నవంబరులోనే కొందరు చేనేత పెద్దలు ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘాన్ని నెలకొల్పారు దాని ప్రథమ మహాసభ 1966 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ గ్రామంలో జరిగినది తరువాత విజయవాడలో రాజాజీ ముఖ్య మంత్రిగా యేర్పడిన ప్రథమ కాంగ్రెసు ప్రభుత్వం కాలంలో దాని పేరును మార్చి రాష్ట్ర చేనేత సంఘంగా మార్చుకున్నా, ఆంధ్ర ప్రాంతంలోనే దాని కార్యకలాపాలు సాగుతూ వుండేవి.

చీలిక

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో చేనేత వారికి నూలు కరువూ దొరక్కుండ్డ కరువూ యేర్పడ్డ కారణంగా కంట్రోల్సు లేవనింగు అమలు జరుపబడ్డాయి నూలు కరువుపూర్తి లేవనింగ్ విధానంలో చేనేత వారెదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారం గూర్చి 1968 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా మండపేటలో పెద్ద యెత్తున చేనేత మహా సభ జరుపబడింది గుర్తుకలదు. నూలు కరువుల గూర్చి ప్రస్తావనపై వివాదములు వివరములోనూ, తీర్మానములందు జరిగిన వివాదములు పరిష్కారంగా అపర రెండవదీ ఒకటి ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘంగానూ ఏర్పడి చేనేత కాంగ్రెసుగానూ పనిచేయ ప్రారంభించాయి చేనేత కాంగ్రెస్ ఆనాటి నుండి కాంగ్రెస్ విధానాలను బలపర్చుతూ దానికి పోదర సంస్థగా వ్యవహరిస్తున్నది. అవిభక్త మద్రాసు రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాన్ని విడదీసిన తరువాత, దాని నాయకత్వం కూడ చేనేత కాంగ్రెసువారే హస్తగతం చేసుకున్నారు. ఈ వ్యాపారం పూర్తిగా చేనేతకు తక్కువ పుంకరింతగల రిబేటు. నవరు మగ్గాల కొర్పొరేషన్ స్థాపించి దాని ద్వారా వ్యాపారాభివృద్ధికోర్చుకుంటేగాం. కోఆపరేటివ్‌లలో వున్న చేనేత వారికి సెమ్మదికి ఇతోధికంగా సహాయ పడవలని కోరాం వీటిల్లో తక్కువం సహాయపడగలరేటు తిరిగి అమలు జరుపుకొనవలసి మగ్గాలను విక్రయించాలని ప్రభుత్వ మనుష్యులుగా చెప్తున్నాం.

రిబేటు అమలు రద్దు

చేనేతవారి ఆందోళన కొంతమేరకైనా అరికట్టిన తేదీ రాష్ట్ర ప్రభుత్వము మిల్లుల పోటీనుండి కొద్దిపాటి రక్షణ కల్పించుటకూ మార్కెట్టులో నష్టపడుతున్నామని తప్పుకొని వినియోగదారులు కొనుగోలుచేయుట్ల అయిన వస్త్రాలు అమ్మకమయిన రిబేటు ఇచ్చే స్కీమును 1964 సంవత్సరం అమలు జరిపారు. ఈ స్కీమును మిల్లు వస్త్రములపై ఎరిందే వరూలు చేసిన సెస్సు విషయంలో దరం చేటాయిందాని మరియూ పవిమిల్లు వరవరాలూ, పెక్కిలర్ వగైరాలూ మరికొంత దరం చేటాయిందాని.

మన రాష్ట్రంలో వున్న చేనేత మగ్గాలలో మూడవ ఎంత పొసైటీలలో పని చేస్తున్నాయి. రిబేటు స్కీము కేవలం కోఆపరేటివ్ సొసైటీలకూ వుత్పత్తి అయిన బట్టల అమ్మకానికి పరిమితం చేసి అది మొత్తం చేనేత వస్త్ర వ్యాపారానికి వుత్పాదాన్ని తగ్గించింది. కొనుగోలు దారులకు ప్రోత్సాహాన్ని తగ్గించేసింది. అంతేగాక రహదారులకు దూరంగా గ్రామీణ ప్రాంతాలలోవున్న సొసైటీలకు రిబేటు స్కీము మరింతగా నష్టపరుచింది.

గత సంవత్సరం ఏప్రిల్ నెలనుండి రాష్ట్ర ప్రభుత్వం రిబేటును రద్దు చేసింది అనాటికి ప్రాథమిక సొసైటీలకు 70 లక్షల (డెబ్బై) రూపాయలు రిబేటు బకాయిగా చెల్లించవలసివున్నది. రిబేటు స్కీముపోయాక సొసైటీల వ్యాపారంలో తీవ్రమైన మాంద్యం యేర్పడింది కొన్ని సొసైటీలు మూసివేయవలసి వచ్చాయి. దాదా సొసైటీలు తమ మెంబర్లకు వ్యాపారపని చెప్పలేకపోతున్నాయి. ఈ అవస్థలో చేనేత కార్మికులు తీవ్ర ఆందోళనకు గురి అయినారు. దోపిడీ చేనేతమగ్గాలకు రేటాయించాలని తీర్మానాలు చేస్తున్నాం. యింకా మూసు పనివారలూ, రంగులు, రసాయనములు పనివారూ గూర్చి, మంచముల గూర్చి చెప్పాం ప్రభుత్వపనివారు పూర్తిగా చేనేత గుర్తువే కానాలని స్టేట్ ప్రేడింగు కార్పొరేషన్ స్థాపించి దాని ద్వారా వ్యాపారాభివృద్ధికోర్చుకుంటేగాం. కోఆపరేటివ్‌లలో వున్న చేనేత వారికి సెమ్మదికి ఇతోధికంగా సహాయ పడవలని కోరాం వీటిల్లో తక్కువం సహాయపడగలరేటు తిరిగి అమలు జరుపుకొనవలసి మగ్గాలను విక్రయించాలని ప్రభుత్వ మనుష్యులుగా చెప్తున్నాం.

రిబేటు అమలు రద్దు

చేనేతవారి ఆందోళన కొంతమేరకైనా అరికట్టిన తేదీ రాష్ట్ర ప్రభుత్వము మిల్లుల పోటీనుండి కొద్దిపాటి రక్షణ కల్పించుటకూ మార్కెట్టులో నష్టపడుతున్నామని తప్పుకొని వినియోగదారులు కొనుగోలుచేయుట్ల అయిన వస్త్రాలు అమ్మకమయిన రిబేటు ఇచ్చే స్కీమును 1964 సంవత్సరం అమలు జరిపారు. ఈ స్కీమును మిల్లు వస్త్రములపై ఎరిందే వస

రేడియో

మంగళవారం మే 7

